నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, బుధవారం 6 నవంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# ‘బానిస బంధాలను ఛేదిస్తాం.. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధిస్తాం’




### నవంబర్ 02 తరువాయి

**114. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, జనవరి 18, 19న జరిగిన అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కోసం 1969 జనవరి 20న జీవో 36న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి ఎం.టీ రాజు జారీ చేశాడు
2. ప్రభుత్వం ఈ జీవో 36 విడుదల చేస్తూ ‘తెలంగాణ రక్షణల అమలు కోసం’ అని ప్రకటించింది.

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : బి**

**వివరణ**
- 1969, జనవరి 18, 19న జరిగిన అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కోసం 1969, జనవరి 20న జీవో 36న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి ఎం.టీ రాజు జారీ చేశాడు.
- ప్రభుత్వం ఈ జీవో.36 విడుదల చేస్తూ ‘తెలంగాణ రక్షణల అమలు కోసం’ అని ప్రకటించింది. జీవో. 36లో 1969, ఫిబ్రవరి 28 లోపు నాన్ ముల్కీలను వెనక్కు పంపుతామని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నది

**115. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969 తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శంకర్
2. 1969, జనవరి 25న శంకర్ మరణించగా, పాల్వంచలో 26న అంత్యక్రియలు జరిగాయి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : ఎ**

**వివరణ**
- 1969 తెలంగాణ ఉద్యమంలో అమరుడు శంకర్ 1969, జనవరి 24న సదాశివపేటలో 1000 మంది విద్యార్థుల సమూహం జై తెలంగాణ నినాదాలతో ఊరేగింపును నిర్వహించారు. ఈ ఊరేగింపులో హైస్కూల్ విద్యార్థులు – స్థానిక సబ్ – ఇన్‌స్పెక్టర్‌ను ఘెరావ్ చేయగా పోలీసులు కాల్పులు జరిపారు.
- తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న భీమనపల్లి శంకర్ 1969, జనవరి 25న మరణించగా సదాశివపేటలో 26న అంత్యక్రియలు జరిగాయి. సంతాప సూచకంగా వ్యాపార సంస్థలు మూసివేసి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరో అమరుడు కృష్ణ 1969, ఫిబ్రవరి 10న గాంధీ ఆస్పత్రిలో మరణించాడు.
- 1969 తెలంగాణ ఉద్యమంలో తొలి కాల్పులు పాల్వంచ, సదాశివపేటలో జరిపిన కాల్పుల్లో తొలి అమరులు హైస్కూల్ విద్యార్థులు మెదక్ జిల్లా సదాశివపేటకు చెందిన శంకర్, కృష్ణలు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడిగా శంకర్ గుర్తింపు పొందాడు.
- చేనేత కుటుంబానికి చెందిన నరసప్ప కుమారుడు శంకర్.

**116. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. విద్యార్థి నేత మల్లికార్జున్ తొలిసారి ‘క్విట్ తెలంగాణ’ నినాదాన్ని ఇచ్చాడు
2. విద్యార్థి నేత శ్రీధర్ రెడ్డి ప్రసంగిస్తూ ‘ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థులు విత్తనాలు నాటారని, ఈ విత్తనాలను మొలకెత్తించి, చిగురించేలాజేసి ఫలవంతం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలమీద ఉందన్నారు’

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : డి**

**వివరణ :**
- 1969, ఏప్రిల్ 9లోగా ‘ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని’ సదస్సు తీర్మానించింది. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని తీర్మానించారు.
- అంతేకాకుండా విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాలను ఈ సదస్సు ఖండించింది. తెలంగాణ ప్రాంత మంత్రులు ప్రజా ప్రతినిధుల మీద ప్రజలకు విశ్వాసం పోయిందని తీర్మానంలో స్పష్టం చేశారు.
- ఈ సదస్సులో విద్యార్థి నేత శ్రీధర్ రెడ్డి తొలిసారి ‘క్విట్ తెలంగాణ’ నినాదాన్ని ఇచ్చాడు.
- ‘నగర అడ్వకేట్ జగన్‌మోహన్ రెడ్డి’ ప్రత్యేక తెలంగాణకు తను శాయశక్తుల కృషి చేస్తానని వేలాది మంది విద్యార్థులచే కింద తెలిపిన విధంగా ప్రతిజ్ఞ చేయించారు.
- ‘వీరగడ్డ అయిన తెలంగాణ పుత్రులమైన మేము బానిస బంధాలను ఛేదించడం ద్వారా తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని సముచిత స్థానాన్ని సాధించడానికి సర్వస్వాన్ని త్యాగం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం’
- ఈ సదస్సులో విద్యార్థి నేత మల్లికార్జున్ ప్రసంగిస్తూ ‘ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థులు విత్తనాలు నాటారని, ఈ విత్తనాలను మొలకెత్తింపజేసి, చిగురింపజేసి ఫలవంతం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలమీద ఉందన్నారు’.

**117. కింది వాక్యాలను పరిశీలించండి.**
నిశ్చితం (ఎ) – వాంఛూ కమిటీ నివేదిక 1969, ఏప్రిల్ 19న కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది
కారణం (ఆర్) – తెలంగాణ ప్రాంత ఉద్యోగులకు రక్షణలు కొనసాగించే విషయంపై పరిశీలన కోసం
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం
**జవాబు : ఎ**

**వివరణ :**
- వాంఛూ కమిటీ నివేదిక 1969, ఏప్రిల్ 19న కేంద్ర ప్రభుత్వం ‘తెలంగాణ ప్రాంత ఉద్యోగులకు రక్షణలు కొనసాగించే విషయంపై పరిశీలన కోసం సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వాంఛూ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రాజ్యాంగం పరంగాకానీ, న్యాయశాస్త్రం పరంగా కానీ ఏపీ రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులకు రక్షణలు కొనసాగించే అవకాశం లేదు’ అని కమిటీ ప్రకటించింది.

**118. కింది వాక్యాలను పరిశీలించండి.**
1.1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన 369 మందికి స్మారకంగా ఈ స్థూపం నిర్మించారు
2. గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్మారక స్థూపంరూపశిల్పి ఎక్కా యాదగిరిరావు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ :**
- గన్ పార్క్ వద్ద అమరవీరుల స్మారక స్థూపం రూపశిల్పి ఎక్కా యాదగిరిరావు.
- స్థూపం ప్రత్యేకత : 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన 369 మందికి స్మారకంగా ఈ స్థూపం నిర్మించారు.
- నల్లరాతి స్థూపం అడుగుభాగంలో 9 రంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాలు అమరవీరుల శరీరాల్లోకి దూసుకుపోయిన బుల్లెట్ గుర్తులు, స్థూపంలో ఎర్రరాతి నల్లరాతి పై భాగంలో ఉంటుంది.
- ఎర్ర రాతి సహనాన్ని తెలుపుతుంది. ఈ ఎర్ర రాతి భాగంలో మకర తోరణం ఉంటుంది. ఈ తోరణం అమరవీరులకు జోహార్లు సూచిస్తుంది.
- ఎర్రరాతి పై భాగంలో మళ్లీ నల్లరాతి 9 గీతలు ఉంటాయి. ఈ గీతలు 9 జిల్లాలను సూచిస్తాయి. నల్లరాతి స్తంభం పై భాగంలో ఎర్రరాతి ఉంటుంది.
- ఎర్రరాతిలో అశోక చక్రం ఉంటుంది. ఈ చక్రం ధర్మాన్ని, సహనాన్ని, నిజాయితీని సూచిస్తుంది. స్థూపం చివరి భాగంలో 9 తెల్లరాతి పుష్పాలు ఉంటాయి. ఇవి శాంతికి, త్యాగానికి చిహ్నాలుగా ఉంటాయి. ఈ స్థూపం నిర్మాణం 1975లో పూర్తిచేశారు.

**119. 1961లో దామోదరం సంజీవయ్య మాత్రం తెలంగాణ ప్రజలకు కొన్ని హామీలిస్తూ అసెంబ్లీలో ఒక శ్వేత పత్రం విడుదల చేశాడు. దీని ప్రకారం కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణ మిగులు నిధులతో పోచంపాడు ప్రాజెక్ట్‌ను నిర్మిస్తాం
2. కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారం స్థాపిస్తాం
3. నిజాం సెక్యూరిటీలకు సంబంధించి రూ.13 కోట్లను 8వ ప్రణాళికలో తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రకటించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) 1, 2, 3 సరైనవి
**జవాబు : డి**

**వివరణ :**
- 1960లో దామోదరం సంజీవయ్య తెలంగాణ ప్రాంత వ్యక్తి నూకల సర్వోత్తమ రెడ్డిని పీసీసీ ప్రెసిడెంట్, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టీ సదాలక్ష్మిని నియమించారు.
- 1961లో కేవీ రంగారెడ్డిని ఉపముఖ్యమంత్రి పదవిలో నియమించారు. 1961లో దామోదరం సంజీవయ్య మాత్రం తెలంగాణ ప్రజలకు కొన్ని హామీలిస్తూ అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేశాడు. దీనిప్రకారం
1. తెలంగాణ మిగులు నిధులతో పోచంపాడు ప్రాజెక్ట్‌ను నిర్మిస్తాం
2. కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారం స్థాపిస్తాం
3. నిజాం సెక్యూరిటీలకు సంబంధించి రూ.13 కోట్లను 8వ ప్రణాళికలో తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రకటించారు

**120. కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఏ తేదీన ప్రమాణ స్వీకారం చేశాడు?**
ఎ) 1964, ఫిబ్రవరి 23
బి) 1965, ఫిబ్రవరి 24
సి) 1964, ఫిబ్రవరి 25
డి) 1965, ఫిబ్రవరి 26 **జవాబు : ఎ**

**వివరణ :**
- 1964, ఫిబ్రవరి 23న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశాడు.
- ఇతను 1971 వరకు ముఖ్యమంత్రిగా పని చేశాడు. 1966లో లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంట్‌లో మరణించడంతో ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయ్యారు.
- 1966లో ఇందిరాగాంధీ తన మంత్రి వర్గంలో స్టీల్ అండ్ సివిల్ ఏవియేషన్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగా నీలం సంజీవరెడ్డిని నియమించింది.

**121. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969 ఉద్యమంలో ‘ప్రత్యేక తెలంగాణ నినాదం’ ఇవ్వడం ఇదే తొలిసారి
2. పద్మారావు తన ప్రసంగంలో 12 ఏళ్ల నుంచి తెలంగాణ రక్షణలనే సాధించుకోలేని మీరు ప్రత్యేక తెలంగాణను ఎట్ల సాధించుకోగలరు? అని ఆందోళనకారులకు సవాలు విసిరారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : ఎ**

**వివరణ :**
- 1968, డిసెంబర్ 30న కొత్తగూడెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రవేశోత్సవసభలో శాసనసభలో శాసనసభ మండలి అధ్యక్షుడు పిడతల రంగారెడ్డి తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు జే చొక్కారావు పాల్గొన్నారు.
- వీరి రాకతో తెలంగాణ హక్కుల రక్షణ సమితి పెద్ద ఎత్తున ఊరేగింపు ప్రదర్శనలు చేసి ప్రత్యేక తెలంగాణ నినాదాలిచ్చింది.
- 1969 ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ నినాదం ఇవ్వడం ఇదే తొలిసారి తెలంగాణ హక్కుల రక్షణ సమితి ఖమ్మం జిల్లాపరిషత్ అధ్యక్షుడు కొండల్‌రావు తెలంగాణ వారికోసం రిజర్వ్ చేసిన ఉద్యోగాల్లో నియమాలకు విరుద్ధంగా నాన్ ముల్కీలను నియమించారు.
- వారిని తొలిగించి ఆ ఉద్యోగాల్లో తెలంగాణ వారిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు
- ఈ సందర్భంలో చొక్కారావు తన ప్రసంగంలో ‘12 ఏళ్ల నుంచి తెలంగాణ రక్షణలనే సాధించుకోలేని మీరు ప్రత్యేక తెలంగాణని ఎట్ల సాధించుకోగలరు?’ అని ఆందోళనకారులకు సవాలు విసిరారు. ఈ మాటలు తెలంగాణ వాదులను రెచ్చగొట్టాయి.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



### విద్య, ఉద్యోగ సమాచారం

## మెకాన్ లిమిటెడ్‌లో...

**మెటలర్జికల్ అండ్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్ (మెకాన్) లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 15
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్, సీనియర్ మేనేజర్, మేనేజర్
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో బీ ఆర్కిటెక్ లేదా బీఈ/బీటెక్, పీజీ, పీహెచ్‌డీ, అనుభవం ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 13
- **వెబ్‌సైట్:** http://www.meconlimited.co.in

## నిట్‌లో....

**మణిపూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 22
- **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** సివిల్, సీఎస్ఈ, ఈఈ, ఈసీఈ, మెకానికల్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 19
- **వెబ్‌సైట్:** https://www.nitmanipur.ac.in

## కస్టమ్స్‌లో....

**ముంబైలోని ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ (ప్రివెన్టివ్)లో గ్రూప్ (సీ) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 33
- **పోస్టులు:** గ్రూప్ సీ (సీమెన్, గ్రీసర్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 17
- **వెబ్‌సైట్:** https://www.mumbaicustomszone1.gov.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ ప్రత్యేకం : చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# గైర్ ముల్కీ ఉద్యమం రావడానికి ప్రధాన కారణం?

### నవంబర్ 2 తరువాయి...

**371. ముల్కీలీగ్‌కు సంబంధించి సరికాని అంశం/ అంశాలను గుర్తించండి.**
1. ముస్లిం లీగ్ వివిధ కులాలు, మతాల మధ్య స్నేహ భావం పెంపొందించి సామరస్య, సహకార వాతావరణానికి కృషి చేసింది
2. ముల్కీ ప్రజల హక్కులను కాపాడుతూ, ప్రజలు ఎన్నుకున్న శాసన సభకు ప్రభుత్వం బాధ్యత వహించే విధంగా రాజ్యాంగ స్థాపనకు ప్రయత్నించింది
3. నిజాం రాష్ట్ర రాచరిక హక్కులను రద్దు చేయాలని ఒత్తిడి చేసింది
1. 1 2. 2 3. 3 4. 1, 2

**372. నిజాం రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల కోసం ప్రత్యేక యంత్రాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించినది ఎవరు?**
1. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్
2. ముల్కీ లీగ్
3. అరముగం అయ్యంగార్ కమిటీ
4. పీపుల్స్ కన్వెన్షన్

**373. 1948, సెప్టెంబర్ 17 ‘పోలీస్ చర్య’ అనంతరం ఎవరి నేతృత్వంలో హైదరాబాద్ రాజ్యంలో మిలిటరీ ప్రభుత్వం ఏర్పడింది?**
1. ఎమ్.కె. వెల్లోడి
2. జె.ఎన్. చౌదరి 3. ఎల్. ఎడ్రూస్
4. జనరల్ బ్యూషర్

**374. సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. 1948, సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య ద్వారా హైదరాబాద్ రాజ్యంలో నిజాం పాలన అంతమై భారత యూనియన్‌లో విలీనమయ్యింది
2. తర్వాత 1948, సెప్టెంబర్ నుంచి 1949, మార్చి వరకు కేరళకు చెందిన ఎమ్.కె వెల్లోడి పౌర ముఖ్యమంత్రిగా పనిచేశారు
1. 1 2. 2 3. 1, 2 4. 1, 2, 3

**375. హైదరాబాద్ సంస్థానానికి సంబంధించి కింది అంశాలను జత చేయండి.**
1. మిలిటరీ గవర్నర్ పాలన రద్దు — ఎ. 1949, డిసెంబర్ 1
2. ఎమ్.కె. వెల్లోడి పౌర ప్రభుత్వం ఏర్పాటు — బి. 1950, జనవరి 26
3. ఏడో నిజాం రాజ్ ప్రముఖ్ పదవి రద్దు — సి. 1956, జనవరి 1
4. మీర్ ఉస్మాన్ అలీఖాన్ మరణం — డి. 1967, ఫిబ్రవరి 24
1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**376. ఆపరేషన్ పోలో సమయంలో నిజాం ప్రభుత్వానికి ఎవరు సలహాదారుగా వ్యవహరించారు?**
1. ఎల్. ఎడ్రూస్
2. ఎమ్.కె వెల్లోడి
3. అరుముగం అయ్యంగార్
4. సర్ వాల్టర్ మాంక్టన్

**377. హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైన తేదీ?**
1. 1947, ఆగస్టు 14
2. 1950, జనవరి 26
3. 1948, సెప్టెంబర్ 17
4. 1947, సెప్టెంబర్ 17

**378. సరైన వ్యాఖ్యలను గుర్తించండి.**
1. హైదరాబాద్ ప్రభుత్వం 1949, నవంబర్ 1న జారీ చేసిన సివిల్ సర్వీసెస్ రెగ్యులేషన్స్ (ఏడో ఎడిషన్)లోని ఆర్టికల్ 39, అనుబంధం ‘ఎన్’లో ముల్కీ నిబంధనలు పొందుపరిచారు. దీనిలో 1919లో నిజాం జారీ చేసిన ఫర్మానాలోని ముల్కీ నిబంధనలనే మరోసారి ప్రస్తావించారు.
2. భారత ప్రభుత్వం 1949, డిసెంబర్ 1న హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ జె.ఎన్. చౌధుని పుణె మిలిటరీ సర్వీసుకు పంపించండి. ఆయన స్థానంలో అదే రోజున సివిల్ సర్వీసెస్ అధికారి వెల్లోడి నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది
3. వెల్లోడి బాధ్యతలు స్వీకరించడానికి ముందే పోలీసు, విద్య, వ్యవసాయం, రెవెన్యూ మొదలైన రంగాల్లో దాదాపు కొన్ని వేల మంది ఆంధ్ర ఇతర రాష్ట్రాల వారు ఉద్యోగాల్లో చేరారు. దీంతో తెలంగాణ నాయకుల్లో అసంతృప్తి పెరిగింది
1. 1 2. 2
3. 1, 2 4. 1, 2, 3

**379. ‘గైర్ ముల్కీ గోబ్యాక్’ ఉద్యమాన్ని వరంగల్‌లో ప్రోత్సహించింది ఎవరు?**
1. జె.వి. నర్సింగరావు
2. మాడపాటి హనుమంతరావు
3. కాళోజీ నారాయణరావు
4. హయగ్రీవాచారి

**380. కింది వాటిని జత పరచండి.**
1. వెల్లోడి నేతృత్వంలో సివిల్ ప్రభుత్వం — ఎ. 1955, సెప్టెంబర్ 30
2. ముల్కీ రూల్స్‌పై మంత్రుల కమిటీ — బి. 1953, డిసెంబర్ 29
3. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ — సి. 1952, సెప్టెంబర్ 7
4. ఫజల్ అలీ కమిషన్ నివేదిక సమర్పణ — డి. 1949, డిసెంబర్ 1
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
4) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**381. ఆపరేషన్ పోలో పేరుతో భారత సైన్యం హైదరాబాద్ రాజ్యంపై ఎప్పుడు దాడి చేసింది?**
1. 1948, సెప్టెంబర్ 13
2. 1948, సెప్టెంబర్ 18
3. 1948, ఆగస్ట్ 13
4. 1948, అక్టోబర్ 13

**382. 1952, ఆగస్టులో హైదరాబాద్ హితరక్షణ సమితిని ఏర్పాటు చేసినవారు?**
1) జగన్నాథరావు 2) మర్రి చెన్నారెడ్డి
3) రామాచారి 4) హయగ్రీవాచారి

**383. సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ):** 1950, జనవరి 26న రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న సమయంలో భారత రాజ్యాంగంలోని అధికరణ 35(బి) ద్వారా అంతకుముందు అమల్లో ఉన్న ముల్కీ నిబంధనలను యథాతథంగా కొనసాగించాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. ఇది అధికరణ 16లో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కాదని తెలిపారు. ఈ విధంగా ముల్కీ నిబంధనలకు రక్షణ లభించింది
**కారణం(ఆర్):** 1950, జూన్ 14న హైదరాబాద్ ముఖ్యమంత్రి వెల్లోడి గత ముల్కీ నిబంధనలను పక్కన పెట్టి ‘నివాసితులు’ అంటే 15 ఏళ్లు నివాసం ఉంటే చాలు అనే నిబంధనను పరిగణనలోకి తీసుకోవాలని సర్క్యులర్ జారీ చేసింది
1) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3) (ఎ) సరైనది, (ఆర్) తప్పు
డి. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**384. హైదరాబాద్ రాష్ట్రంలో ముల్కీ ఉద్యమం ఊపందుకున్న కాలం?**
1. 1952, ఆగస్టు
2. 1953, ఆగస్టు
3. 1950, ఆగస్టు
4. 1951, ఆగస్టు

**385. ముల్కీ ఉద్యమంలో భాగంగా మొదటి బహిరంగ సభ హైదరాబాద్‌లో ఎప్పుడు జరిగింది?**
1. 1952, ఆగస్టు 27
2. 1951, ఆగస్టు 27
3. 1950, ఆగస్టు 27
4. 1953, ఆగస్టు 27

**386. 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులు ఏ పార్టీ నుంచి పోటీ చేశారు?**
1. పీజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ
2. సోషలిస్ట్ పార్టీ
3. పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్
4. ఏదీకాదు

**387. హైదరాబాద్ సంస్థానం విలీనం అనంతరం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు భారత ప్రభుత్వం రాజభరణం కింద ఎన్ని లక్షల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించింది?**
1. రూ.50 లక్షలు
2. కోటి రూపాయలు
3. రూ. 25 లక్షలు
4. రూ. 80 లక్షలు

**388. సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన(ఎ) :** నిజాం రాజ్యం భారత ప్రభుత్వంలో 1947, నవంబర్ 29న ‘యథాతథ ఒప్పందం’ చేసుకుంది.
**కారణం (ఆర్):** భారత సోషలిస్టు పార్టీ నాయకుడైన జయ ప్రకాష్ నారాయణ్ 1947, మే 7న సికింద్రాబాద్‌లో జరిగిన సభలో నిజాం భారత యూనియన్‌లో చేరాలని పిలుపు ఇచ్చాడు
1) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2) (ఎ) (ఆర్) రెండూ విడివిడిగా సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**389. హైదరాబాద్ రాజ్యానికి పౌర పాలకునిగా వెల్లోడి బాధ్యతలు స్వీకరించకముందే వేల సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్ ప్రభుత్వంలో ఉద్యోగాల్లో చేరారు. వీరిలో పోలీస్ శాఖలో ఆంధ్ర ప్రాంతం వారు ఎంత మంది చేరారు?**
1. 2,111 2. 3,111
3. 4,981 4. 3,000

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**చరిత్ర బిట్స్**

**390. ఏడో నిజాం ‘రాజ్ ప్రముఖ్’గా ఏ రోజున ప్రమాణం చేశారు?**
1. 1950, జనవరి 26
2. 1948, సెప్టెంబర్ 17
3. 1949, నవంబర్ 1 4. ఏదీ కాదు

**391. హైదరాబాద్ రాజ్యంలో వెల్లోడి మంత్రి మండలి ఏర్పాటైన సంవత్సరం?**
1. 1950, జనవర్ 26
2. 1949, నవంబర్ 1
3. 1950, జూన్ 12
4. 1948, సెప్టెంబర్ 17

**392. భారత్‌లో హైదరాబాద్ విలీనాంతరం వరుసగా ఏర్పాటు చేసిన మిలిటరీ, పౌర ప్రభుత్వాలు పాలనను, శాంతి భద్రతలను గాడిలో పెట్టడానికి అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ అంశానికి సంబంధించి సరికాని (తప్పు) వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. సివిల్, పోలీస్ ఉద్యోగుల్లో 90 శాతం ఒకే సామాజిక వర్గం వారు ఉండడాన్ని గమనించిన ప్రభుత్వం ముఖ్యంగా సాయుధ దళాల్లో సమాజంలోని అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తించింది.
2. హైదరాబాద్ రాష్ట్రంలో తెలుగు మాట్లాడేవారు అధికంగా ఉండటంతో పరిపాలనలో తెలుగు భాషకు ప్రాధాన్యం ఇవ్వాలని సంకల్పించారు.
3. పోలీసు చర్య (ఆపరేషన్ పోలో) నాటికి ఉన్న సైన్యం సంఖ్యను రెట్టింపు చేసింది
1. 1 2. 1, 2 3. 2 4. 3



**393. 1952లో గైర్ ముల్కీ ఉద్యమం రావడానికి ప్రధాన కారణం?**
1. ముల్కీ నిబంధనలను కఠినంగా అమలు చేయడం
2. ప్రభుత్వ వర్గాల్లో అవినీతి పెరిగిపోవడం
3. ప్రభుత్వంలో స్థానికేతరులు పెరిగిపోయి తెలంగాణ సంస్కృతి, భాషలను చిన్న చూపు చూడటం
4. పై ఏదీ కాదు

**394. ముల్కీ నిబంధనలను ఉల్లంఘిస్తూ వెల్లోడి ప్రభుత్వం 7325 నంబరుతో ఏ రోజున సర్క్యులర్ జారీ చేసింది?**
1. 1950, జూలై 14
2. 1950, జనవరి 26
2. 1949, జూలై 14
3. 1948, జూలై 14

**395. హైదరాబాద్ రాష్ట్రంలో తొలిసారి ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?**
1. 1948, ఫిబ్రవరి 2. 1950, ఫిబ్రవరి
3. 1951, ఫిబ్రవరి 4. 1952 ఫిబ్రవరి

**396. 1952 ఎన్నికల నాటికి హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్న జిల్లాల సంఖ్య?**
1. 16 2. 18 3. 10 4. 8

**397. హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచినవారు?**
1. బూర్గుల రామకృష్ణారావు
2. రావి నారాయణ రెడ్డి
3. సి. జగన్నాథరావు 4. మేల్కోటే

**398. సరైన వ్యాఖ్య/ వ్యాఖ్యలను గుర్తించండి.**
1. మొదటి విశాలాంధ్ర మహాసభ 1950 లో టి.హయగ్రీవాచారి అధ్యక్షతన వరంగల్‌లో జరిగింది. హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్రను వెంటనే ఏర్పాటు చేయాలని సభ డిమాండ్ చేసింది
2. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వరంగల్‌లో గైర్ ముల్కీ (స్థానికేతరులు) ఉద్యమానికి అంకురార్పణ జరిగింది
3. బూర్గుల మంత్రివర్గంలో పనిచేసిన ఏకైక ఆంధ్రుడు వి.బి.రాజు. ఆయన సికింద్రాబాద్ శాసన సభ స్థానానికి ఎన్నికయ్యారు
1. 1 2. 1, 2
3. 3 4. 1, 2, 3

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 371. 3 | 372. 3 | 373. 2 | 374. 4 |
| 375. 1 | 376. 4 | 377. 3 | 378. 4 |
| 379. 4 | 380. 2 | 381. 1 | 382. 3 |
| 383. 2 | 384. 1 | 385. 1 | 386. 3 |
| 387. 1 | 388. 2 | 389. 2 | 390. 1 |
| 391. 3 | 392. 4 | 393. 3 | 394. 1 |
| 395. 4 | 396. 1 | 397. 2 | 398. 4 |
| 399. 3 | | | |

**సత్యప్రకాశ్**
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్

**399. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గానికి సంబంధించి కింది అంశాలను జత చేయండి.**
1. ప్రభుత్వ ముఖ్య సలహాదారు — ఎ. సి. జగన్నాథరావు
2. ఆంధ్రుడైన మంత్రి — బి. బిందు దిగంబరరావు
3. న్యాయ శాఖ మంత్రి — సి. ఎమ్.కె. వెల్లోడి
4. హోం శాఖ — డి. వి.బీ రాజు
1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి